RNI No: APTEL /25/A2860

సీమ వార్త
సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 26 | పేజీలు : 4 | గురువారం 30 జూలై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## విద్యార్థుల భవిష్యత్తు కంటే రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం

- రాజ్యసభకు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు
- కేంద్రంపై ప్రతిపక్ష నేత ఖర్గే విమర్శలు
- అమిత్ షా వివరణ ఇవ్వాలని డిమాండ్
- రాజకీయాల కోసమే బిల్లు తెచ్చారని ఆరోపణ
- పేపర్ లీక్‌లపై అమలు వ్యవస్థ బలోపేతం చేయాలని సూచన
- విద్యార్థుల ఉద్యమం వల్లే ప్రభుత్వం దిగివచ్చిందన్న ఖర్గే

# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు



- భోగాపురం విమానాశ్రయం ప్రారంభానికి కౌంట్‌డౌన్
- ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం
- రూ.17,883 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సభకు 3 లక్షల మంది వస్తారని అంచనాతో సన్నాహాలు



**హైదారాబాద్**

ఉత్తరాంధ్ర ప్రగతి ప్రయాణంలో నవశకానికి నాంది పలుకుతూ ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించిన భోగాపురం విమానాశ్రయం ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైంది. మెగా గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం కానుంది. అదేరోజు మరో 17 వేల 883 కోట్ల రూపాయల విలువైన ఇంధన, ఉపరితల రవాణా శాఖల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ ఈవెంట్‌ను ప్రజల పండుగలా నిర్వహించాలని భావిస్తున్న ప్రభుత్వం విమానాశ్రయ ప్రాధాన్యతను వివరిస్తూ "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు" అనే ప్రత్యేక థీమ్‌తో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పిస్తోంది. ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారమయ్యేందుకు సమయం ఆసన్నమైంది. భోగాపురంలో 5 వేల 641 కోట్లతో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 1న జాతికి అంకితం చేస్తారు. ఎయిర్‌పోర్టుతో పాటు 17 వేల 883 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. లఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిలో రేచర్ల-గురవాయిగూడెం మధ్య 752 కోట్లతో పూర్తి చేసిన ప్యాకేజీ-4 పనులను ప్రధాని వర్చువల్‌గా ప్రారంభిస్తారు. ఇదే రహదారిలో గురవాయిగూడెం-దేవరపల్లి మధ్య డిజైన్ మార్పు చేసి రూ. 926 కోట్లతో పూర్తి చేసిన రోడ్డును ప్రారంభిస్తారు. రూ.160 కోట్లతో చీఎ-67లో - మిగతా3లో



## చంపిన హంతకులను పరామర్శిస్తారా?

**జగన్ పర్యటనపై మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం**


**క్రిమినల్ మైండ్‌సెట్ ఉన్న వ్యక్తులు ఎలా ఉంటారో చెప్పేందుకు జగనే నిదర్శనమన్న కొల్లు రవీంద్ర**

**అమరావతి**

వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ చేసిన బైక్ యాక్సిడెంట్‌లో దానయ్య అనే గొర్రెల కాపరి మృతి చెందిన కేసులో అరెస్టయిన అప్పలరాజును వైసీపీ అధినేత జగన్ పరామర్శించడంపై ఏపీ మంత్రులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధితుడి కుటుంబాన్ని వదిలేసి, నిందితులను జగన్ పరామర్శించడం దారుణమని మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి మండిపడ్డారు.

## పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం..

- రాజ్యసభలో కీలక బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం
- రాజ్యసభలో పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం
- పేపర్ లీక్‌లకు పాల్పడితే 10 ఏళ్ల వరకు జైలు, రూ.50 లక్షల జరిమానా



# 2034 వరకు నేనే సీఎం

- ఉపాధ్యాయులకు సీఎం రేవంత్ కీలక హామీ
- టీచర్ల సమస్యలు తన బాధ్యతన్న సీఎం
- విద్యార్థుల కోసం పోరాడాలని పిలుపు
- 55 రోజుల్లో 11 వేల మంది టీచర్లను నియమించామని వ్యాఖ్య
- ఆర్నెల్లకోసారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం
- ప్రతి నెల ఒకటో తేదీన జీతాల హామీ




**హైదారాబాద్**

విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్న ప్రతిసారీ కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తనపై విమర్శలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అయితే వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత పూర్తిగా తనదేనని స్పష్టం చేశారు. ఇకపై ఉపాధ్యాయ సంఘాలు తమ వ్యక్తిగత సమస్యల కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఫిన్‌లాండ్, జర్మనీ పర్యటన ముగించుకుని వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులకు తాను ఒక్కటే చెబుతున్నానని రేవంత్ అన్నారు. "మీ సమస్యలు నాకు వదిలేయండి. మీరు అడగకముందే వాటిని పరిష్కరిస్తాను. - మిగతా3లో

## వేలాదిగా పేరుకుపోయిన దరఖాస్తులు

- తెలంగాణలో కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్..
- తెలంగాణలో పేరుకుపోతున్న ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ దరఖాస్తులు
- రెండు రోజుల్లో జారీ చేయాలన్న నిబంధన అమలు కాని వైనం
- రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో 50,000కు పైగా దరఖాస్తులు




## విద్యార్థులపై పెల్లెట్ గన్స్.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

- పెల్లెట్ గన్స్ వాడకంపై సుప్రీంకోర్టు విచారణ
- పిటిషన్ సవరించాలని పిటిషనర్లకు కోర్టు సూచన



## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే కఠిన శిక్ష



- పరీక్షల అక్రమాల నిరోధక బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- ఈ సందర్భంగా విద్యార్థులకు నారా లోకేశ్ శుభాకాంక్షలు
- విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వారికి గట్టి హెచ్చరిక
- నీట్ ఘటన తర్వాత కేంద్రం చేపట్టిన చర్యల ప్రస్తావన
- బిల్లును స్వాగతించిన పవన్ కల్యాణ్

## ఇందిరమ్మ ఇళ్లుకు దరఖాస్తు చేసుకుంటే సంక్షేమ పథకాలు ఆగిపోతాయా?



- హౌసింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ కీలక ప్రకటన
- ఇందిరమ్మ ఇళ్ల పథకంపై వస్తున్న వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి
- ఈ పథకానికి దరఖాస్తు చేస్తే ఇతర సంక్షేమ పథకాలు ఆగవని స్పష్టత
- తప్పుడు ప్రచారం చేసేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక

**హైదారాబాద్**

ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని తెలంగాణ హౌసింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ వి.పి. గౌతమ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవడం వల్ల ఇతర సంక్షేమ పథకాలకు ఎలాంటి ఆటంకం కలగదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. సొంత స్థలం లేని నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గౌతమ్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అటువంటి ప్రచారాలను పట్టించుకోవద్దని సూచించారు. వదంతులు వ్యాప్తి చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అర్హులైన పట్టణ పేదల కోసం ప్రభుత్వం ఇటీవలే 'ఇందిరమ్మ ఇళ్లు (క్యూర్)' పథకాన్ని ప్రారంభించింది. మొదటి దశలో జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పరిధులలో 7,680 బహుళ అంతస్తుల ఫ్లాట్‌లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకంలో లబ్ధిదారులు సుమారు రూ.6 లక్షలు చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీతో పాటు స్థలాన్ని ఉచితంగా అందిస్తుంది. పదేళ్లుగా స్థానికంగా నివాసం ఉండటం, వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించకపోవడం, ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఇల్లు లేదా ఫ్లాట్ లేకపోవడం వంటివి ఈ పథకానికి ప్రధాన అర్హతలుగా నిర్ణయించారు.

గురువారం 30 జూలై 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# రెండేళ్ల పాలనా ప్రచారంలో.... టాప్ 5లో ధర్మవరం..!!

...ఇంటింటా ప్రచారంలో రాష్ట్రంలోనే 5వ స్థానంలో ధర్మవరం

....మరింత చురుగ్గా పాల్గొనాలన్న టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్

.....25వ వార్డు ప్రియాంక నగర్ లో ఇంటింటా ప్రచారంలో శ్రీరామ్

....డీఎస్సీపై నారా లోకేష్ ఛాలెంజ్ ని స్వీకరించే ధైర్యం ఉందా..?

....అలా ఉంటేనే మాట్లాడాలని వైసీపీ నాయకులకు శ్రీరామ్ కౌంటర్





**ధర్మవరం జులై 30 సీమ వార్త సాయంత్రం.**

రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన ఇంటింటా ప్రచార కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే 5వ స్థానంలో నిలిచింది. ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో క్యాడర్ గడిచిన 4రోజుల పాటు విస్తృతంగా జనంలోకి వెళ్లారు. ఇంటింటా తిరుగుతూ కూటమి పాలనలో జరిగిన మంచిని వివరించారు. గురువారం 25వ వార్డులోని ప్రియాంక నగర్ లో జరిగిన కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొన్నారు. టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. కొన్ని చోట్ల తమకు అన్ని పథకాలు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మరికొన్ని చోట్ల కొన్ని సమస్యల్ని శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోతే.. వెంటనే వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గంలో 80వేల 726ఇళ్లు ఉండగా.. మూడు రోజులకు 15వేల 965ఇళ్లకు టీడీపీ శ్రేణులు వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా పాల్గొనాలని సూచించారు. కేవలం చేసిన మంచి గురించి చెప్పడమే కాకుండా ప్రజల సమస్యలను కూడా తెలుసుకోవాలన్నారు. మరోవైపు మెగా డీఎస్సీపై వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలపై శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ హాయంలో టీచర్ పోస్టులు భర్తీ చేయమంటే కాలయాపన చేసి.. ఇప్పుడు రికార్డ్ టైం మెగా డీఎస్సీని పూర్తి చేస్తే ఏడాదిన్నర తర్వాత అక్రమాలంటూ వైసీపీ నాయకులు ఆరోపణలు చేయడమేంటని నిలదీశారు. ఇందులో ఎలాంటి అక్రమాలు జరగలేదని.. దీనిని నిరూపించేందుకు ఎక్కడికైనా వస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరితే వైసీపీ నాయకులు ఎందుకు స్వీకరించడం లేదన్నారు. కేవలం ఆరోపణలు చేసి బురదజల్లుతామంటూ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని శ్రీరామ్ హెచ్చరించారు....

# పేదల పొట్ట కుట్టింది "పంకా" నేతలే!

....అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే పింఛన్లు మంజూరు చేస్తాం..ఎమ్మెల్యే అమిలినేని

....వాల్మీకి విగ్రహానికి పైన స్లాబ్ వేసేందుకు 1,00,000 అందజేత

....అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు 10,000 ఆర్థిక సాయం అందజేత

...నాలుగవ రోజు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో వడ్డేపాల్యం గ్రామంలో స్వయంగా సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే







# సీమ ప్రాజెక్టుపై మహా ఉద్యమం..!!

....సీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం జరిగే పోరాటం.


ఒక ప్రాంతం కోసం కాదు... లక్షలాది రైతుల హక్కుల కోసం జరిగే మహా ఉద్యమం."

"కరువు నేలగా మిగిలిన రాయలసీమను పచ్చని పంటల సీమగా మార్చే శక్తి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకే ఉంది.

సాగునీటి హక్కు కోసం శ్రీ సత్యసాయి జిల్లా న్యామద్దల గడ్డపై పాదయాత్ర.

రైతుల హక్కుల సాధన కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది –

– మాజీమంత్రి ఉషశ్రీ చరణ్.





# "కియా" బహుత్ సాయం "కి యా"!

....పరిశ్రమల 'సామాజిక బాధ్యత'తో ఎన్నో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి.

....మంత్రి సవితమ్మ

....పరిశ్రమల భాగస్వామ్యంతోనే శ్రీసత్యసాయి జిల్లా సమగ్రాభివృద్ధి

....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

....రూ.36 కోట్ల సీఎస్ఆర్ నిధులతో పెనుకొండ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన.

....రూ.12 కోట్లతో ఐటీఐ కళాశాల భవన నిర్మాణానికి కియా--ప్రభుత్వం మధ్య ఒప్పందం




**పెనుకొండ, జూలై 30 సీమ వార్త సాయంత్రం.**

పరిశ్రమలు ఉపాధి కల్పించడంతో పాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా గ్రామాల అభివృద్ధికి కూడా తోడ్పడుతున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. పెనుకొండ ఆర్డీవో కార్యాలయంలో గురువారం కియా సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వం మధ్య రూ. 12 కోట్ల వ్యయంతో ఐటీఐ కళాశాల భవన నిర్మాణానికి అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు సీఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రి భవనాలు, రోడ్లు, సీసీ డ్రైనేజీలు, ఓవర్ హెడ్ ట్యాంకులు వంటి మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ కృషితో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. పెనుకొండ నియోజక వర్గంలో కియా, బెల్ వంటి పరిశ్రమల - మిగతా3లో





# మెగా డీఎస్సీ పరీక్షల అవినీతిపై....
# నారా లోకేష్ తక్షణం రాజీనామా చేయాల్సిందే.

**....వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార కమిటీ సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి డిమాండ్.**



**బద్వేల్ జూలై 30 సీమవార్త. సాయంత్రం.** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారానికి భాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి దరేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లు నీతి,నిజాయితీ, నిబద్దత ఉంటే మెగా డీఎస్సీ పరీక్షల నిర్వాహణలో జరిగిన అవినీతి,అక్రమాలకు భాధ్యత వహిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి నారా లోకేష్ రాజీనామాచేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార కమిటీ సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో డీఎస్సీ నియామక ప్రక్రియలో ముఖ్యంగా. నాలుగో తరగతి నుండి పదో తరగతి వరకు. నాలుగు సంవత్సరాలు ఎక్కడైతే చదువుతారో వారి కి. వారి జిల్లాలలో లోకల్ అభ్యర్థులుగా పరిగణలోకి తీసుకుంటారు. కానీ డీఈవో స్థాయి నుంచి. ఎంఈఓ స్థాయి వరకు నివేదిక తీసుకోకపోవడం వలన. చాలామంది డిఈఓ లు అమ్ముడుపోయారని . అందుకే ఇలాంటి తప్పులు ఎన్నో జరిగాయని. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎంపికైన అభ్యర్థులను చాలామంది . అభ్యర్థులు 1.నాన్ లోకల్ అభ్యర్థులు దొంగ లోకల్ సర్టిఫికెట్లు సృష్టించారని. 2 పీహెచ్ కోటాలో. హెచ్. ఐ. కోటాలో చెవుడు దొంగ సర్టిఫికెట్లు 3. ఈడబ్ల్యూఎస్ దొంగ సర్టిఫికెట్లు. 4 స్పోర్ట్స్ కోట దొంగ సర్టిఫికెట్లు. ఈ నాలుగు అంశాలను ప్రభుత్వం ఎలా మర్చిపోయిందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. అనేక అక్రమాలు,అవకతవకలు జరిగిన నేపథ్యంలో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని అయినా దానిని కనీసం పరిగణలోనికి తీసుకోకుండా. నారా లోకేష్ రీఎంక్వయిరీ చేయిస్తే దొంగలు బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిజమైన లబ్ధిదారులు న్యాయం జరుగుతుందని కానీ నారా లోకేష్ పట్టీ పట్టనట్టుగా వ్యవహరించడం ఉన్నత విలువలకు కోల్పోయాడని ఆయన శాఖలో ఇంత అవినీతి జరుగుతూ ఉంటే ఏ మాత్రం స్పందించకుండా తాను నిర్వహించిన మెగా డీఎస్సీ తప్పులు కప్పిపుంచడం అతి దారుణమైన చర్యని విద్యార్థుల ప్రాణాలతో చలగాటమాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణం రాజీనామా చేసి తన చిత్తశుద్ధిని, నైతిక విలువలను కాపాడు కోవాలని.అనంతరం డిఎస్సీ నియామకాల్లో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర విద్యామంత్రి దరేంద్ర ప్రధాన్ రాజీనామా ఎన్డీఏ కూటమి ప్రభుత్వా నైతిక విలువలకు అద్దం పడుతోశీదన్నారు. అదే కూటమి లో బాగస్వామిగా ఉన్న రాష్ట్ర విద్యా మంత్రి నారాలోకేష్ రాజీనామా చేసి నైతిక విలువలను పరిరక్షిస్తారా. పదవే ముఖ్యమని బావించి అంటిపెట్టు కుని ఉంటారో. చెప్పాలని, దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన వైఖరిని రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు వెల్లడించాలని ఆమన డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని నమ్మిన నిరుద్యోగులు చంద్రబాబు వస్తే దొంగలకు ఉద్యోగాలు వస్తున్నాయంటే దీనికి మెగా డీఎస్సీ నిదర్శనం. ఎన్నికల ముందు, ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, కూటమి నేతలు నమ్మబలికారని, ప్రజలను విద్యార్థులను మోసం చేశారని చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు నాయుడు సిబిఐ ద్వారా విచారణ చేపట్టి అవకతవకలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని. తన కుమారుడిని మంత్రి పదవి నుంచి తొలగించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# “కియా” బహుత్ సాయం “కియా”..!!





-మొదటిపేజీ తరువాయి

నుంచి సమీకరించిన సుమారు రూ.36 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

**ఐటీఐ కళాశాలతో నైపుణ్యాభివృద్ధికి ఊతం..**

కియా పరిశ్రమకు అవసరమైన నైపుణ్యం కలిగిన సాంకేతిక సిబ్బందిని తీర్చిదిద్దే లక్ష్యంతో పెనుకొండలో ఐటీఐ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కళాశాల భవన నిర్మాణానికి కియా సంస్థ నుంచి రూ.12 కోట్ల సీఎస్ఆర్ నిధులు సమీకరించామని చెప్పారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ కళాశాల భవనాన్ని వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల భాగస్వామ్యంతోనే శ్రీసత్యసాయి జిల్లా సమగ్రాభివృద్ధి.సమన్వయంతో అభివృద్ధి పరిశ్రమలు కేవలం ఉత్పత్తులకే పరిమితం కాకుండా, కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా జిల్లాలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ముందుకు రావడం అభినందనీయం. ప్రభుత్వం మరియు పరిశ్రమల మధ్య సరైన సమన్వయంతో పెనుకొండ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం.కియా సంస్థ రూ.12 కోట్లతో చేపట్టనున్న ఐటీఐ కళాశాల భవన నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా, అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం తరఫున అన్ని రకాల పూర్తి సహకారాన్ని అందిస్తాం. వచ్చే విద్యాసంవత్సరానికి విద్యార్థులకు భవనాన్ని అందుబాటులోకి తెచ్చేలా పర్యవేక్షిస్తాం.ఈ ఐటీఐ కళాశాల ఏర్పాటు ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ లభించి, కియా వంటి దిగ్గజ పరిశ్రమల్లో నేరుగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. సీఎస్ఆర్ నిధుల రూపంలో లభిస్తున్న రూ.36 కోట్లతో చేపట్టే అంగన్‌వాడీలు, ఆసుపత్రులు,రోడ్లు మరియు తాగునీటి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. మంత్రి సమక్షంలో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో కియా సీఈవో తెహూన్ కిమ్, జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కియా సీనియర్ అడ్వైజర్ జంగ్ హో, లైజనింగ్ ఆఫీసర్ సోమశేఖర్ రెడ్డి, ఆర్డీవో ఆనంద్ కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హరికృష్ణ,హిందూపురం ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

-మొదటిపేజీ తరువాయి

పూర్తి చేసిన నాలుగు లేన్ల అనంతపురం జిల్లా తాడిపత్రి బైపాస్‌ను ప్రారంభిస్తారు. ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ పార్ట్‌ఏ, బీ ట్రాన్స్‌మిషన్ స్కీంలో భాగంగా 4 వేల 370 కోట్లతో చేపట్టిన అనంతపురం, కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

**శంకుస్థాపనల వివరాలివే**

విశాఖ జిల్లా భీమిలి పరిధిలోని తర్లువాడలో ‘‘ూూ్రా టెక్నాలజీస్ సెమీ కండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. దక్షిణకొరియాకు చెందిన ‘‘ూూాజు సంస్థ భాగస్వామ్యంతో ఈ యూనిట్ రూపుదిద్దుకుంటోంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం 30 ఎకరాలు కేటాయించింది. మొదటి దశలో 468 కోట్లతో చేపట్టే సెమీ కండక్టర్ యూనిట్‌కు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. 5 వేల 550 కోట్లతో ‘పవర్ గ్రిడ్ కర్నూలు–4 ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్’ చేపట్టబోయే ప్రాజెక్టు నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. 16 కోట్లతో చీఎ–565లో పెంచలకోన–ఏర్పేడు మధ్య హైలెవల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.

సభకు 3 లక్షల మంది వస్తారని అంచనా: ప్రధాని బహిరంగ సభను విజయవంతం చేసేలా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. మహానాడు లాంటి భారీ సభలు నిర్వహించిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బాధ్యతలను నారా లోకేశ్ సారథ్యంలోని 13 కమిటీలకు అప్పగించారు. సభకు 3 లక్షల మంది జనం వస్తారన్న అంచనాలతో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా కూటమి ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

13 వేల మందితో థింసా నృత్యం: భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభ వేడుక సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా ప్రభుత్వం వినూత్నంగా అవుట్‌రీచ్ కార్యక్రమాలను రూపొందించింది. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్, క్షేత్రస్థాయి ప్రచారం చేస్తోంది. పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్ పోటీలు, ఉపన్యాస పోటీలతో పాటు ఫ్లాష్ మాబ్‌లు నిర్వహిస్తున్నారు. ప్రజల్లో ఉత్సాహాన్ని నింపేందుకు 3ఎ, 5ఎ రన్ నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పిస్తున్నారు.

బహిరంగ సభకు మోదీ, చంద్రబాబు, పవన్ వచ్చే ఓపెన్ టాప్ రథాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. 13 వేల 500 మందికి పైగా గిరిజన మహిళలు, విద్యార్థులతో థింసా నృత్య ప్రదర్శన ద్వారా ప్రధానికి స్వాగతం పలకనున్నారు. తద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సృష్టించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే కఠిన శిక్ష

ప్రభుత్వ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్‌ప్రాక్టీస్‌కు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు--2026 లోక్‌సభలో ఆమోదం పొందడంపై ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ చట్టం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వారికి గట్టి హెచ్చరికగా నిలుస్తుందని చెప్పారు. పరీక్షల విశ్వసనీయతను కాపాడే దిశగా ఇది కీలక అడుగని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన లోకేశ్.. ప్రశ్నపత్రాల లీకేజీలు, పరీక్షల మోసాలకు పాల్పడే వారిపై ఇక కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. చట్టపరమైన చర్యలతో పాటు పరీక్షల వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టిందని తెలిపారు. యువత భవిష్యత్తు రాజకీయాలకు అతీతమని, ప్రతిభ, పారదర్శకత, సమాన అవకాశాలే ఎప్పుడూ గెలవాలని ఆకాంక్షించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వేగంగా స్పందించిందని లోకేశ్ అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షను తిరిగి సమయానికి నిర్వహించి, లక్షలాది మంది విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా కాకుండా కాపాడిందని గుర్తుచేశారు. విద్యార్థుల భవిష్యత్తును రక్షించడంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. ఇదే అంశంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా స్పందించారు. ఈ బిల్లు లక్షలాది మంది విద్యార్థుల ఆశయాలను కాపాడే కీలక చట్టమని చెప్పారు. పరీక్షల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే నిర్ణయమిదని అభిప్రాయపడ్డారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)లో సమగ్ర సంస్కరణల కోసం నందన్ నీలేకని నేతృత్వంలో ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను కేంద్రం ఏర్పాటు చేయడం కూడా కీలక చర్యగా పేర్కొన్నారు.

## 2034 వరకు నేనే సీఎం

-మొదటిపేజీ తరువాయి

ప్రమోషన్లు, బదిలీలు కూడా మీ ఇంటి వద్దకే పంపించాం. ఇకపై మీకోసం కాదు.. విద్యార్థుల సమస్యల కోసం నాతో కొట్లాడండి” అని సూచించారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని కోరారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని వ్యాఖ్యానించిన రేవంత్ రెడ్డి, ఆ లోపు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పూర్తి బాధ్యత వహిస్తానన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేవలం 55 రోజుల్లో 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని గుర్తు చేశారు. ఇలాంటి నియామకాలు గతంలో ఎప్పుడైనా జరిగాయా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ఉపాధ్యాయులదేనని, అందుకే వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో తెలంగాణ విద్యాశాఖను ప్రపంచ దేశాలు ఆదర్శంగా చూసే స్థాయికి తీసుకెళ్లాలని రేవంత్ పిలుపునిచ్చారు. పంచవర్ష ప్రణాళిక తరహాలో ఉపాధ్యాయ సంఘాలు ప్రతిజ్ఞ చేసి పని చేయాలని కోరారు. అలాంటి కృషి చేస్తే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని అన్నారు. దేశానికి విద్య, వైద్య రంగాల్లో తెలంగాణే నాయకత్వం ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయ సంఘాల నాయకులతో నేరుగా చర్చిస్తానని సీఎం హామీ ఇచ్చారు. వారి సమస్యల పరిష్కారానికి క్రమం తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ఒకటో తేదీన ఉద్యోగుల జీతాలు సమయానికి పడేవి కాదని, ఇప్పుడు మాత్రం అడగకుండానే ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు జమ చేస్తున్నామని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా అదే రోజు వేతనాలు చెల్లిస్తున్నామని వెల్లడించారు.

## పేదల పొట్ట కుట్టింది “పంకా”నేతలే..!!



**కళ్యాణదుర్గం జులై 30 సీమ వార్త సాయంత్రం.**

వైసీపీ ప్రభుత్వంలో రకరకాల కారణాలు చెప్పి ఎంతో మంది నిరుపేద వృద్దులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు తొలగించి వారి పొట్ట కొట్టారని కూటమి ప్రభుత్వంలో త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించి వారికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు కుందుర్పి మండలం వడ్డేపాల్యం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు, మండల గ్రామ స్థాయి నాయకులతో కలసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కి గ్రామస్థులు, నాయకులు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలుకగా ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గ్రామంలోని మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య పాలన, కనీసం గ్రామాల్లో సరైన మౌళిక వసతుల కల్పనపై కూడా ద్రుష్టి పెట్టకుండా సమస్యలను పెంచి వెళ్లారని ఇప్పుడు వాటిని అదిగమించి గ్రామీణ రహదారులతో పాటు గ్రామాల్లో మౌళిక వసతులైన విద్యుత్, తాగునీరు, సీసీ రహదారులు నిర్మించి ప్రజల సమస్యలు లేకుండా చూస్తామని తెలిపారు.గ్రామంలో వాల్మీకి విగ్రహానికి పైకప్పు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరగా వెంటనే తన స్వంత నిధులతో పూర్తి చేస్తామని అందుకు పనులు ప్రారంభించేందుకు గాను 1,00,000 రూపాయలు గ్రామస్థులు అందించారు. గ్రామంలో నాగమ్మ అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వెంటనే వైద్యులతో మాట్లాడి మరింత మెరుగైన వైద్యం అందేలా చూస్తామని ఖర్చుల కోసం 10,000 రూపాయలు అందించారు. గ్రామానికి చెందిన మారెక్క, యశోదమ్మలకు వైసీపీ ప్రభుత్వంలో పింఛన్ తొలగించారని తెలుసుకుని త్వరలో తప్పకుండా పింఛన్ మంజూరు చేస్తామని వారికీ ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి 5,000 రూపాయల చొప్పున అందజేశారు..ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కాంపౌండ్ నందు సీసీ, టాయిలెట్లు అవసరం ఉందని అడగ్గా తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు..

## సీమ ప్రాజెక్టుపై మహా ఉద్యమం..!!



**పుట్టపర్తి డెస్క్ జులై 30 సీమ వార్త సాయంత్రం.**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై కూటమి ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా, రాయలసీమ లక్షలాది రైతులకు శాశ్వత సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో సి.కె.పల్లి మండలం న్యామద్దల గ్రామం నుంచి హంద్రీనీవా కాలువ వరకు మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, ఉషశ్రీ చరణ్ నాయకత్వంలో భారీ పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచి రాయలసీమకు కృష్ణా జలాలు అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డిదేనని పేర్కొన్నారు. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను సుమారు 80 శాతం పూర్తి చేసిందని, ఆ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రాయలసీమలో నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యేదని తెలిపారు. చంద్రబాబు నాయుడు తెలంగాణ ప్రభుత్వంతో కుమ్మక్కై ఈ ప్రాజెక్టును నిలిపివేశారని ఆరోపిస్తూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై చంద్రబాబు ఇప్పటివరకు స్పందించలేదని విమర్శించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు, తెలంగాణ అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా చంద్రబాబు మౌనం పాటిస్తూ రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. రాయలసీమ ప్రజలు ఇక మోసపోవద్దని, తమ నీటి హక్కులు, రాబోయే తరాల భవిష్యత్తు కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. హంద్రీనీవా కాలువల లైనింగ్ పనుల్లో జరిగిన నాసిరకం నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన కాంట్రాక్టర్ల నుంచి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. “రాయలసీమకు సాగునీటి న్యాయం జరిగే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తుంది” అని శ్రీమతి ఉషశ్రీ చరణ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మాజీమంత్రి సాకే శైలజనాథ్, మాజీ ఎమ్మెల్యే దుద్దకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపురం సమన్వయకర్త దీపిక , మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప , కదిరి సమన్వయకర్త మక్బూల్, మరియు శ్రీ సత్యసాయి జిల్లా లోని రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేలాదిగా పేరుకుపోయిన దరఖాస్తులు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్ (ఎఫ్ఆర్సీ) జారీ ప్రక్రియలో జాప్యం నెలకొంది. దరఖాస్తు చేసుకున్న రెండు పనిదినాల్లోనే ధ్రువీకరణ పత్రం అందజేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో గడువు పాటించకపోవడంతో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో పడ్డాయి. ఈ పథకం ప్రారంభమైన జూలై 27 నుంచి బుధవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా 50 వేలకు పైగా దరఖాస్తులు అందాయి. తొలిరోజే దరఖాస్తు చేసుకున్న వారికి సైతం ఇప్పటివరకు సర్టిఫికెట్లు అందకపోవడంతో, వారు నిత్యం మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఫలితంగా దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత నెల 25న విడుదల చేసిన జీవో 172 నిబంధనల ప్రకారం, దరఖాస్తు అందిన రెండు పనిదినాల్లోగా సంబంధిత తహశీల్దార్లు వాటిని పరిశీలించి సర్టిఫికెట్లను జారీ చేయాలి. అయితే, పలు ప్రాంతాల్లో ఈ నిబంధన అమలు కావడం లేదు.

సీమ వార్త సాయంకాలం



## దేవాలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు



**ధర్మవరం రూరల్ (బత్తలపల్లి) జులై 30 సీమవార్త సాయంకాలం :** బత్తలపల్లి మండలం అప్పారచెరువులో శ్రీ అపరా దయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో గుర్తుతెలియని దుండగులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఘటన గ్రామస్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. గ్రామ పెద్దలు ఆలయానికి రక్షణ ఏర్పాట్లు చేసినా బుధవారం అర్ధరాత్రి మరోసారి గుంతలు తవ్వినట్లు గుర్తించారు. గుప్తనిధుల కోసం ఆలయాలను ధ్వంసం చేసే నేరస్థుల పై కఠినమైన శిక్షలు విధించాలని స్థానికులు కోరారు. ఈ ఘటనపై సింగిల్ విండో ఛైర్మన్ వీరనారప్ప గ్రామ పెద్దలతో కలిసి బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## బీమా వినియోగించుకోండి...జీవిత భద్రతభించుకోండి.

**రెక్కమను ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ వెంకటరెడ్డి , ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్**



**గాండ్లపెంట జులై 30 సీమ వార్త సాయంత్రం.** రెకమాను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన క్లైమ్ అమౌంట్ లబ్ధిదారులు డి అనసూయమ్మ అకౌంట్లో 2 లక్ష రూపాయలు పడ్డాయి ఈ సందర్భంగా రెక్కమాను ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ వెంకటరెడ్డి , ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ వీర మారుతి నారాయణ , వెలుగు ఎఫ్ పి ఓ సత్య జిల్లా కోఆర్డినేటర్ రమణప్ప ,వెలుగు సి సి బాబాజాన్ డమ్మీ చెక్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రెక్కమాను ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ వెంకటరెడ్డి , ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ వీర మారుతి ,నారాయణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకాలను వినియోగించుకోవాలని తెలియజేశారు. మే నెల మరియు జూన్ నెలలో మినిమం బ్యాలెన్స్ ఉంచుకోవాలని తెలిపారు. పోతుల వాండ్ల పల్లి గ్రామము రాజప్ప ఆరోగ్యం బాలేక చనిపోయారు. వీరికి రెక్క మాను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నందు అకౌంట్ కలదు. వీరు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రీమియం చెల్లించారు. నామిని భార్య అనసూయమ్మకు రెండు

**రోజులోనే రెండు లక్షల క్లైమ్ అమౌంట్ వచ్చింది.**

నామినీమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రెక్కమాన్ బ్రాంచ్ మేనేజర్ వెంకటరెడ్డి మరియు రెక్కలను బ్యాంకు సిబ్బంది , ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ వీర మారుతి, నారాయణ , ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎస్ పి ఓ జిల్లా కోఆర్డినేటర్ రమణప్ప, వెలుగు సీసీ బాబాజాన్ , ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు వీర మారుతి , నారాయణ , మండల సమైక్య సభ్యులు , యానిమేటర్లు , బ్యాంకు బిజినెస్ కరస్పాండ్ భాస్కర్ రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

## జోరుగా టీడీపీ డోర్ టు డోర్ ప్రచారం.

**.....ప్రతి ఓటరును కలిసి ప్రజాభిప్రాయం తెలుసుకుంటున్న యువనాయకులు...**



**పోరుమామిళ్ల జూలై 30 సీమవార్త. సాయంత్రం.** బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జ్ సూర్యనారాయణరెడ్డి ఆదేశాల మేరకు, బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకులు చెరుకూరి రవి కుమార్ నాయుడు గారి ఆధ్వర్యంలోపోరుమామిళ్ల మండలంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల యువనాయకులు పురం.బాలకృష్ణ ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఓటరును కలిసి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజలతో మమేకమవుతూ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా ఉత్సాహంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## అమరావతి ఛాంపియన్షిప్ జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థిని నికిత ఎంపిక



**లేపాక్షి జులై 30 సీమ వార్త సాయంకాలం :** అమరావతి ఛాంపియన్షిప్ 2026 లో భాగంగా ఇటీవల మహాత్మ జ్యోతిబాపూలే ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన"హిందూపురం నియోజకవర్గ స్థాయి" ఎంపిక పోటీలు నిర్వహిం చారు. 17 సంవత్స రాల లోపు బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో, కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని పి.నికిత మొదటి స్థానంలో సాధించి నట్లుప్రధానోపాధ్యాయులు హితేంద్ర నాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్ తెలియ జేశారు. మొదటి స్థానం సాధించిన నికిత ఆగస్టు నెలలో జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటుందన్నారు. జిల్లాస్థాయిలో కూడా విజయం సాధించి, రాష్ట్రస్థా యికి ఎంపికై, పాఠశాలకు మంచి పేరు తీసుకురా వాలని ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు ఆకాంక్షిస్తూ...అభినందనలు తెలియజేశారు.

## గురుపూజ మహోత్సవం



**లేపాక్షి జులై 30 సీమ వార్త : సాయంత్రం.** సద్గురు శ్రీ యోగి నారాయణ సేవాసమితి హిందూపురం ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవ కార్యక్రమం మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనుంది. కైవారంలో జరిగే ఈ గురుపూజ మహోత్సవాలకు రెండు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వెళ్లడం జరుగుతుంది. నగర సంకీర్తన ఆధ్వర్యంలో ప్రత్యేక భజనలు గీతాలాపనలు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొనాలని సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి హిందూపురం అధ్య క్షులు రవిశంకర్, రాజప్ప, స్వామి, జయ కుమార్ నాయుడు, జగదీష్ ,దస్తగిరి లు తెలిపారు.

## బాలకృష్ణ కోలుకోవా లని....లేపాక్షి ఆలయంలో 101 కొట్టిన టిడిపి నాయకులు



**లేపాక్షి జులై 30 సీను వార్త సాయంత్రం.** హిందూపురం శాసనసభ్యులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ ఇటీవల ఓ షూటింగ్ లో గాయపడడం జరి గింది. ఎమ్మెల్యే బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని గురు వారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కేంద్రంలోని శ్రీ దుర్గా పాప నానేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజాసేవలోకి అడుగు పెట్టాలని కోరుకుంటూ ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి విశేష పూజలు నిర్వహించినట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాలసముద్రంలో...విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నుల పంపిణీ




**గోరంట్ల జులై 30 సీమ వార్త సాయంత్రం.** ఆదర్శ ప్రాథమిక పాఠశాల, పాలసముద్రం నందు గురువారం మధ్యాహ్నం 4వ, 5వ తరగతులకు చెందిన 40 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు పెన్నులను దాతలు శ్రీమతి నాగలక్ష్మి, శ్రీ గోపి దంపతులు (పాలసముద్రం) అందజేశారు.వీరి పిల్లలు గజేంద్ర (5వ తరగతి), కీర్తి సురేష్ (3వ తరగతి) ఇదే పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. తమ పిల్లలతో పాటు పాఠశాల విద్యార్థులందరికీ ఉపయోగపడే విధంగా విద్యా సామగ్రిని అందించడం అభినంద నీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీలం అశోక్, ఉపాధ్యాయులు జయచంద్ర నాయక్, నాగలీల, సంప్రీతి, సునంద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనిచ్చిన దాతలకు పాఠశాల తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

## చెస్ అండర్ 17 లో మెరిసిన... గోరంట్ల గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు.



**గోరంట్ల జులై 30 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలి కల హైస్కూల్ విద్యార్థులు చెస్ అండర్ 17 లో నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయులు కవిత తెలిపారు.ఈ చెస్ పోటీల్లో పాఠశాల కు చెందిన యోగ,దీపిక, దీప్తి అలాగే అథ్లెటిక్స్ లో అర్చన, ఖో ఖో లో మహాలక్ష్మి లు నియోజకవర్గస్థాయిలో పెనుగొండ ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో జరిగిన జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గోరంట్ల బాలికల హై స్కూల్ విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పిడి జ్యోతి, రేఖ లు విద్యార్థులను అందించారు.

## క్షేత్రస్థాయి పార్టీ బలోపేతం కోమే ... అనుబంధ సంఘాలకు కొత్త నాయకత్వం.

**గోరంట్ల మండల యువ మోర్చా కమిటీ ఎన్నిక.**

**హాజరైన యూమోర్చ జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప, ప్రధాన కార్యదర్శి హరీష్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ.**



**గోరంట్ల జూలై 30 సీమ వార్త సాయంత్రం.** భారతీయ జనతా పార్టీ అనుబంధ సంఘ సంఘమైన యుమోర్చ గోరంట్ల మండల నూతన కమిటీ ఎంపిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు యుమోర్చ జిల్లా అధ్యక్షులు కులాయప్ప ప్రధాన కార్యదర్శి హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలు బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ సమీపంలోని గుమ్మయ్య గారి పల్లి వద్ద గల మారెమ్మ గుడి ఆలయ ప్రాంగణంలో పార్టీ చేసిన ప్రత్యేక సమావేశంలో గోరంట్ల మండల యువ మోర్చా అధ్యక్షునిగా హేమంత్ రాజ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మండల యువమోర్చ పదాదికారులను సైతం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముంతాజ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచలం రాజ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ లక్ష్మీదేవి శాంతమ్మ శంకరరెడ్డి, భజంత్రి శంకర, సాయినాథ్ రెడ్డి,కాటేపల్లి నరేష్,జిల్లా యువమోర్చ కార్యదర్శి ప్రదీప్ గారు.వెంకటేష్ పార్వతీబాయ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తో... డబుల్ స్పీడ్ గా అభివృద్ధి.

**చౌడేశ్వరి కాలనీలో ఇంటింటి ప్రచారంలో తెలుగు తమ్ముళ్లు.**



**గోరంట్ల జులై 30 సీమ వార్త సాయంత్రం.** ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు పాలనలో అభివృద్ధి మరింత వేగంగా పరుగులు తీస్తోందని బీసీ సెల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో స్థానిక పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ రెండేళ్ల పాలనపై ప్రభుత్వ ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి కాలనీలోని రామాలయం ప్రాంగణంలో బూత్ కన్వీనర్ మునిస్వామి, స్థానిక ప్రజలతో పార్టీ నాయకులు వేణు, అజంతుల్లా, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, కురుబ మల్లికార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబర్ వట్టే సుధాకర, డీలర్ బొబ్బిలి రాము తదితరుల నేతృతంలో 233 బూత్ పరిధిలో ప్రచారం నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూత్ కో కన్వీనర్ చలపతి, ఎస్వి నారాయణ, భరత్, ఉంగరాల నారాయణస్వామి, శిరగం వాండ్ల పల్లి వెంకటరాముడు, నిమ్మల నాగరాజు, కర్ణ సోము, శివప్ప, కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద నిలయం వృద్ధాశ్రమంలో నారాయణ సేవ

**సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.**



**బద్వేలు, జూలై 29 సీమవార్త సాయంత్రం.** శ్రీ సత్యసాయి బాబా బోధించిన మానవ సేవే మాధవ సేవ అనే దివ్య సందేశాన్ని ఆచరణలో నిలుపుతూ, బద్వేలు సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నేడు ఆనంద నిలయం వృద్ధాశ్రమంలో నారాయణ సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు ప్రేమపూర్వకంగా అన్నప్రసాదాన్ని అందించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సేవాదళ్ సభ్యులు వినయంతో సేవలందిస్తూ, వృద్ధులతో ఆప్యాయంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో అవసరమైన వారికి నిస్వార్థ సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, శ్రీ సత్యసాయి బాబా చూపిన సేవా మార్గంలో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో బద్వేలు సత్యసాయి సేవాసమితి సభ్యులు, సేవాదళ్ సభ్యులు మరియు భక్తులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత



**ధర్మవరం రూరల్ జులై 30 సీమవార్త సాయంకాలం :** ధర్మవరంలోని తోగట వీధికి చెందిన పట్టు చీరల వ్యాపారవేత్త నీలూరు తిరుపాల్ (82) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. యువర్స్ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ బీవీ సుబ్బారావు, పోలా ప్రభాకర్ బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడటంతో వారు ఆయన నేత్రదానానికి ముందుకొచ్చారు కంటి వైద్యులు కుల్లాయప్ప, రాఘవేంద్ర నేత్రాలను సేకరించారు. ఆ కళ్లు మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపాయని వైద్యులు కొనియాడారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ బీవీ సుబ్బారావు, పోలా ప్రభాకర్ పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881